క్లుప్తంగా

నేడు మంత్రి పర్యటన

కందుకూరు: మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి గురువారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు బేగంపేట–మాదాపూర్ గ్రామాల మధ్య నిర్మిస్తున్న బీటీ రహదారికి బేగంపేటలో శంకుస్థాపన చేయనున్నారన్నారు. 10 గంటలకు సాయిరెడ్డిగూడలో ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి సర్టిఫికెట్లు అందించనున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని వారు కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ పసుమాముల, తారామతిపేట, కొహెడ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందన్నారు.

దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అరవింద్

హుడాకాంప్లెక్స్: వేసవిలో బాటసారులకు దాహం తీర్చటం కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని బంగారు మైసమ్మతల్లి దేవసేన సమేత కాశీ వైద్యనాదేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఆకుల అరవింద్ అన్నారు. సాయి ఆధ్యాత్మిక గ్రంథ పారాయణం గ్రూప్ వారి సహకారంతో యాచకులకు బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయికృష్ణ, సభ్యులు పద్మ, వీరమణి తదితరులు పాల్గొన్నారు.

హ్యాండీక్రాఫ్ట్ మేళాకు విశేష ఆదరణ


ఆలిండియా హ్యాండ్లూమ్ మేళాలో కొనుగోలుదారుల సందడి

వనస్థలిపురం: వనస్థలిపురం గణేష్ ఆలయ సమీపంలోని హుడా ఓపెన్ ఆడిటోరియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆలిండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాకు స్థానికుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. మేళాలో కొలువైన దుస్తులు, ఇతర ఉత్పత్తుల కొనుగోలుకు స్థానికులు ఆసక్తి చూపిస్తున్నారు. మేళాలో కొలువైన మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, డిజైనర్, భాగల్‌పూర్, కాంతా వర్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్, లినెన్, కలంకారి, బెంగాల్ కాటన్, లక్నో చికాన్, బనారస్ చీరలు, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు, బ్యాగులు, గాజులు తదితర ఉత్పత్తులు తగ్గింపు ధరలకు లభిస్తాయని నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు. ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే ఉంటుందన్నారు.

శోభాయాత్రకు సహకరించాలి: ఏసీపీ

హస్తినాపురం: హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం నిర్వహించే శోభాయాత్రను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని వనస్థలిపురం డివిజన్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి అన్నారు. వనస్థలిపురం సీఐ జలేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గణేశ్ టెంపుల్ సముదాయంలో ఏర్పాటు చేసిన శాంతికమిటీ సమావేశానికి ఏసీపీ పురుషోత్తంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హనుమాన్ జయంతి శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా మంచి వాతావరణంలో యాత్ర జరిగేందుకు ప్రజలు సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బి.అశోక్‌కుమార్‌గౌడ్, ప్రభాకర్‌రావు, మిట్టా రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వెల్జాల్‌లో బలగం సినిమా ప్రదర్శన

తలకొండపల్లి: మానవ సంబంధాలు కనుమరుగవుతున్న తరుణంలో బంధాలు, అనుబంధాలను గుర్తుకు తెచ్చే విధంగా బలగం సినిమా చాలా గొప్పగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్‌లో శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. పరిసర ప్రాంతాల ప్రజలు బలగం సినిమాను చూసి ఆయా పాత్రల్లో లీనమై కన్నీళ్ల పర్యంతమయ్యారు.

రాజకీయ నేర్పరి బాబు జగ్జీవన్‌రామ్

మీర్‌పేట: సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపించిన నేర్పరి బాబు జగ్జీవన్‌రామ్ అని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మంద మలమ్మ చౌరస్తాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన సామాజిక విప్లవ యోధుడు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చల్లా బాల్‌రెడ్డి, శమంత ప్రభాకర్‌రెడ్డి, కీసర యాదిరెడ్డి, అఫ్జల్‌బేగ్, ఢిల్లీ శ్రీధర్, గణేశ్ పాల్గొన్నారు.

అయన జీవితం స్ఫూర్తిదాయకం: అనితారెడ్డి

మహేశ్వరం: బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. బుధవారం ఆమె జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సునితా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, బీఆర్ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చంద్రయ్య, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జంగయ్య, పార్టీ నాయకులు సత్తయ్య, వెంకటయ్య, కుమార్, రంజిత్, సంజీవ, మహేశ్, చందు, అశోక్ పాల్గొన్నారు.

దళితజాతి ఆణిముత్యం..

జగ్జీవన్‌రామ్ దళితజాతి ఆణిముత్యమని మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం అన్నారు. బుధవారం ఆయన జయంతి సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్.అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ జిల్లా సభ్యుడు యాదయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రయ్య, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సంజీవ, మాజీ అధ్యక్షుడు రఘుపతి, సంఘం నాయకులు సుభాశ్, పోశెట్టి, మహేందర్, కుమార్, శ్రీను, పరమేశ్, అశోక్ పాల్గొన్నారు.

గొల్లూరు, దుబ్బచర్ల గ్రామాల్లో..

మండల పరిధిలోని గొల్లూరు, దుబ్బచర్ల గ్రామాల్లో బుధవారం జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గొల్లూరు సర్పంచ్ కవిత కుమార్, సంఘం నాయకులు ఆనంద్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. దుబ్బచర్ల గ్రామంలో జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్, జగ్జీవన్ విగ్రహాలకు నివాళులర్పించారు.

అనగారిన వర్గాల గొంతుక..

కందుకూరు: బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని మండల పరిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కందుకూరు చౌరస్తాలో జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయేందర్, పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు సాయిలు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు టి.ఇందిరదేవేందర్, రాములు, డైరెక్టర్ ఆనంద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సామయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు పెద్ద నర్సింహ, నాయకులు దేవేందర్, విఘ్నేశ్వర్‌రెడ్డి, దీక్షిత్‌రెడ్డి, వెంకటేశ్, రామాంజనేయులు, నవీన్‌కుమార్, జంగయ్య, కాకి నర్సింహ, గోవర్ధన్, కృష్ణారెడ్డి, రాములు, నర్సింహ, శ్రీధర్, రాకేశ్‌రెడ్డి, వంశీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కందుకూరు చౌరస్తా, దెబ్బడగూడల్లో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. టీపీసీసీ సభ్యుడు, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, నాయకులు జి.ప్రభాకర్‌రెడ్డి, మల్లేశ్, జగన్, శ్రీకాంత్‌రెడ్డి, నరసింహాచారి, వినోద్‌చారి, పాండు రంగారెడ్డి, అఫ్జల్‌బేగ్, భూపాల్‌రెడ్డి, బాబు, ఢిల్లీ శ్రీధర్, కృష్ణ, జగదీశ్, లక్ష్మయ్య, రజనీకాంత్, సురేందర్, అజిత్, ఐలయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ ఆధ్వర్యంలో కందుకూరు చౌరస్తాలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతిపాండు, బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, నాయకులు కృష్ణగౌడ్, మల్లారెడ్డి, బొక్క సత్యనారాయణ రెడ్డి, గౌర పర్వతాలు, గౌర ప్రభాకర్, ఎన్.నర్సింహారెడ్డి, మంద పాండు, కృష్ణ కుమార్, నిమ్మ అంజిరెడ్డి, ఊటు మహేందర్, ఎస్.వెంకటేశ్, భూమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్తిరెడ్డి, రవీందర్‌గౌడ్, దిలీప్‌గౌడ్, లింగం, భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పించిన మున్సిపల్ సిబ్బంది

తుక్కుగూడ: బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్, కౌన్సిలర్లు యాదగిరిరెడ్డి, విలాస్, నాయకులు సుధాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్ డివిజన్‌లో..

హుడాకాంప్లెక్స్: బీఆర్ఎస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్ ఆధ్వర్యంలో బుధవారం సరూర్‌నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ భవన్ ఇన్‌చార్జి, ఏఎస్‌డబ్ల్యూఓ కుసుమ లావణ్య, నాయకులు రాంనర్సింహగౌడ్, మురుకుంట్ల అరవింద్ శర్మ, పెండ్యాల నగేశ్, లోకసాని కొండల్‌రెడ్డి, సాజీద్, ఆకుల అరవింద్‌కుమార్, సిరిపురం రాజేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మహేశ్వరం: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న అనితారెడ్డి తదితరులు


మీర్‌పేట: జగ్జీవన్‌రాం జయంత్యుత్సవాల్లో చల్లా నర్సింహారెడ్డి తదితరులు


తుక్కుగూడ: మంఖాల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..


హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో..


బడంగ్‌పేట: మున్సిపల్ కార్యాలయంలో..


కందుకూరు: నివాళులర్పిస్తున్న బొక్క జంగారెడ్డి తదితరులు


మహేశ్వరం: నివాళి అర్పిస్తున్న ఆనందం తదితరులు


కందుకూరు: దెబ్బడగూడలో ఏనుగు జంగారెడ్డి తదితరులు

ప్రతీ తండాకు బీటీ రోడ్డు

- రూ.9.41కోట్ల నిధుల మంజూరు
- మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: నియోజకవర్గంలో ప్రతీ తండాకు బీటీ రోడ్డు వేస్తామని మంత్రి సబితారెడ్డి అన్నారు. చిన్న తూప్ర, పెద్దమ్మ తండాలకు రూ.3.48 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ఆయ తండావాసులు బుధవారం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ గిరిజన తండాకు బీటీ రోడ్డు నిర్మించి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలకు పంచాయతీ భవనాలను నిర్మాణం చేస్తామని.. ఇప్పటికే కొన్ని పంచాయతీలకు నిధులు మంజూరు చేశామన్నారు. బంజారా భవన్ నిర్మాణానికి రూ.2కోట్లు, గిరిజన తండాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.9.41 కోట్ల నిధులను మంజూరు చేశామని వివరించారు. త్వరలో టెండర్లు పిలిచి పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు వాల్‌దాస్ సంతోశ్ గౌడ్, వాల్‌దాస్ రాఘవేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గౌడ్, విఠల్ నాయక్, రతన్ నాయక్, ఎస్.రవి నాయక్, బాబు, శంకర్, పాండు, రెడ్యా నాయక్, కిరణ్, రామ్మోహన్, సందీప్, రాములు తదితరులు పాల్గొన్నారు.


మంత్రి సబితారెడ్డితో చిన్నతూప్ర, పెద్దమ్మ తండా బీఆర్ఎస్ నాయకులు

మంత్రి సబిత రాజీనామా చేయాలి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు

మహేశ్వరం: పదో తరగతి పరీక్ష నిర్వహణలో విఫలమైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మండల గొల్లూరు రాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల పరిధిలోని మన్నాన్‌పల్లి చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేసిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అసమర్థ పాలనతో టీఎస్‌పీఎస్సీ గ్రూప్–1 పరీక్ష పేపర్ లీక్‌తో లక్షలాది మంది నిరుద్యోగులు ఇబ్బందులు పడితే, నేడు పదో తరగతి పేపర్ లీకేజీతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అసమర్థ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరబడ్డాయని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌లు తోడు దొంగలుగా మారి ప్రజలను దారి మళ్లీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎర్ర చంద్రమోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి ప్రవీణ్, శ్రీశైలం, శివ, జగదీశ్, శ్రీను, గణేశ్, నవీన్, సాయి, అభినయ్, వినయ్, వై.శివ, శ్రీధర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


మన్నాన్‌పల్లి చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ నాయకుల ఆందోళన

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి వారు పర్యటించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, పీఆర్ డీఈ తిరుపతిరెడ్డి, ఏడీఏ సుజాత, ఎంపీడీఓ రామకృష్ణ, ఏఈ పరమేశ్, ఏఓ శ్రీలతతో కలిసి గ్రామంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం.. రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.12.50 లక్షలతో నిర్మించిన రైతువేదికలను ప్రారంభించడంతో పాటు రూ.1.85 కోట్ల వ్యయంతో ఊరవాగుపై నిర్మించనున్న వంతెనకు, రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి వారు భూమిపూజ చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, సర్పంచ్‌లు యాదయ్య, లక్ష్మీనర్సింహారెడ్డి, భారతమ్మ, నర్సింహగౌడ్, లోకేశ్, భాగ్యమ్మ, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, రాములుగౌడ్, నిర్మల, రాఘవరెడ్డి, రాంరెడ్డి, ఉపసర్పంచ్‌లు వినోద్, ముత్యాలు, పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు, సతీశ్, మహేశ్, జంగయ్య తదితరులు ఉన్నారు.

ప్రశ్నిస్తున్నందుకే అక్రమ అరెస్టులు

- ఎంపీపీ జ్యోతి
- బండి అరెస్టుకు నిరసనగా బీజేపీ శ్రేణుల ఆందోళనలు

కందుకూరు: రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందునే బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని ఎంపీపీ మంద జ్యోతిపాండు, బీజేపీ మండల అధ్యక్షుడు అనేగాని అశోక్‌గౌడ్ విమర్శించారు. బండి అరెస్టుకు నిరసనగా బుధవారం బీజేపీ మండల ప్రధానకార్యదర్శులు నిమ్మ అంజిరెడ్డి, ఊటు మహేందర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పదో తరగతి పేపర్ లీకేజ్ వ్యవహారం బీజేపీ ఎక్కడ బయటపెడుతుందోననే భయంతో కేసీఆర్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను ప్రోత్సహిస్తోందన్నారు. మంత్రి పేపర్ లీకేజీ గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడి వారి ఆత్మహత్యలకు కారమవుతున్న సీఎం, మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పల్లె కృష్ణగౌడ్, పంచాయతీ రాజ్ సెల్ జిల్లా కన్వీనర్, కొత్తగూడ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, గుమ్మడవెల్లి సర్పంచ్ గౌర ప్రభాకర్, డైరెక్టర్ గౌర పర్వతాలు, దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు మంద పాండు, పార్టీ జిల్లా నాయకులు బొక్క సత్యనారాయణరెడ్డి, నల్లబోలు నర్సింహారెడ్డి, కృష్ణకుమార్, దేశం సత్తిరెడ్డి, బూర దిలీప్‌గౌడ్, అండేకార్ శ్రీనివాస్‌జీ, మండల నాయకులు సోమరాజు వెంకటేశ్, సురసాని భూమిరెడ్డి, గంగుల వెంకట్‌రెడ్డి, రవీందర్, ఎడ్ల నారాయణ, వరుణ్, పడమటి శ్రీనివాస్‌రెడ్డి, ఏకుల మల్లేశ్, ఆంజనేయులు, పెండ్యాల భాస్కర్, అంజిరెడ్డి, ఎల్లపల్లి లింగం, ప్రవీణ్, శ్రీశైలం పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే అరెస్టులు

మీర్‌పేట: టీఎస్‌పీఎస్సీ, 10వ తరగతి పరీక్ష పత్రాల లీక్ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బండి సంజయ్ అరెస్ట్‌ను నిరసిస్తూ మీర్‌పేట, బాలాపూర్ చౌరస్తాలలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులను మీర్‌పేట పోలీసులు స్టేషన్‌కు తరలించగా వారు స్టేషన్ ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న అందెల శ్రీరాములు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌లో మంత్రి సబిత, బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటలాడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం మల్లారెడ్డి, అనితానాయక్, కీసర గోవర్ధన్‌రెడ్డి, భిక్షపతిచారి, నీలారవినాయక్, కరుణానిధి, భీంరాజ్, గాజుల మధు, జేడీ కుమార్, స్వామికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు అప్రజాస్వామికం: లక్ష్మణ్


తుక్కుగూడ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ మాట్లాడుతూ... సంజయ్ అరెస్టు అప్రజాస్వామికం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వై.శివకుమార్, నాయకులు కృష్ణ, అశోక్, ఆంజనేయులు పాల్గొన్నారు.


'ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతోంది'


మహేశ్వరం: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రతి పక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కుతున్నారని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు బస్వ పాపయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్టుకు నిరసనగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలలను ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సబితారెడ్డి విద్యాశాఖ మంత్రిగా విఫలమయ్యారన్నారు. ప్రభుత్వ అసమర్థతతో రాష్ట్రంలో పేపర్‌లీకేజీలు అవతున్నాయని విమర్శించారు. దేశంలో బీజేపీ వ్యతిరేక, ప్రతిపక్షాలకు తనని అధ్యక్షుడిగా ఎన్నుకుంటే ఎన్నికల ఖర్చు తానే భరిస్తానని సీఎం కేసీఆర్ అన్న మాటలను కప్పిపుచ్చుకునేందుకు బండి సంజయ్‌ని అరెస్టు చేశారన్నారు. అనంతరం పోలీసులు బీజేపీ నేతలను అరెస్టు చేసి స్టేషన్‌కి తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపైన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, సెన్సార్ బోర్డు మాజీ సభ్యుడు అనంతయ్య గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మాధవాచారి, ప్రధాన కార్యదర్శి నందీశ్వర్, నాయకులు భూపాల్‌రెడ్డి, యాదయ్య, గోపాల్ నాయక్, పంతునాయక్, భిక్షపతి, ఆంజనేయులు, మల్లేశ్, శ్రవణ్ పాల్గొన్నారు.


మీర్‌పేట: పోలీస్‌స్టేషన్ ఎదుట బీజేపీ నాయకుల ఆందోళన


మహేశ్వరం: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు


తుక్కుగూడ: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు


బడంగ్‌పేట్: శూరకర్ణారెడ్డిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు


కందుకూరు చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ శ్రేణులు

రాష్ట్రాన్ని అస్థిరపర్చేందుకు బీజేపీ కుట్రలు

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: రాష్ట్రాన్ని అస్థిర పర్చేందుకు బీజేపీ కుట్రలు పన్నుతోందని, ప్రజలను ఆ పార్టీ తప్పుదోవ పట్టిస్తోందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఎమ్మెల్యే తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంలో నిందితుడు ప్రశాంత్ 2 గంటల్లో 12 ఫోన్‌కాల్స్ మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారని అన్నారు. అతను ప్రస్తుతం ఆర్ఎస్ఎస్‌లో క్రియశీలకంగా పనిచేస్తున్న బీజేపీ కార్యకర్త అన్నారు. బీజేపీ నాయకులు రాష్ట్రంలోని రైతులను, ఉద్యోగులను, విద్యార్థులను ఆగం చేయాలనుకుంటే కుదరలేదని, ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని అనుకున్నా కుదరకపోవడంతో ఇప్పుడు విద్యార్థులు, నిరుద్యోగులపై పడ్డారన్నారు. బండి సంజయ్ అనుచరుడు రాజశేఖర్ తన మిత్రుడు ప్రవీణ్‌తో కలిసి టీఎస్‌పీఎస్సీ పేపర్‌ను లీక్ చేసి వాటిని ప్రభుత్వంపై మోపాలని చూశాడని ఆరోపించారు. టీఎస్‌పీఎస్ పేపర్ లీకేజీలో బండి హస్తం ఉందన్నారు. ఈ రోజు మరో అనుచరుడు 9.45 గంటలకు పదో తరగతి ప్రశ్న పత్రం ఫొటో తీసి 11.45 గంటలకు ఆ పత్రాని బండి సంజయ్‌కు పంపించాడన్నారు. జరుగుతున్న ఘటనల వెనుక బీజేపీ కార్యకర్తలు ఉండటం చూస్తే తెలంగాణ ప్రభుత్వాన్ని ఎలాగైనా నవ్వుల పాల్జేయాలని బీజేపీ కుట్రలు పన్నుతోందని స్పష్టమౌతోందన్నారు. ఇప్పటికైనా బీజేపీ కుట్రలు మాని ప్రజలకోసం పని చేయాలని అప్పుడు నాలుగు ఓట్లు, రెండు సీట్లు వస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రావు, తిరుమల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, భవాని ప్రవీణ్, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.